కథావేదిక

# దొంగాట!

**- యం. ఐ. కిషన్**

''ఉంగా ఉంగా'' అన్నాడు ఉమాపతి బుంగమూతిపెట్టి.

''ఉ.. ఉ... '' అంటూ అడ్డంగా తలాడించింది రాజేశ్వరి ఆ బుంగమూతి మీద సున్నితంగా కొట్టి.

''అంతేనా అంతేనా? ప్లీజ్ అంతేనా?'' పసిపిల్లాడిలా గారాలుపోయాడు ఉమాపతి.

''ముమ్మాటికీ అంతే'' అంది రాజేశ్వరి నిర్దయగా అతని బుగ్గగిల్లుతూ.

''అబ్బా'' అన్నాడు ఉమాపతి. భార్య బుగ్గ గిల్లినందుకు కాదు- మొండితనం వీడనందుకు.

''ఇంకా ఎప్పుడమ్మా?'' అన్నాడు మళ్ళీ బుంగమూతి పెట్టేస్తూ.

''అప్పుడే తొందరేంటమ్మా?'' అంది రాజేశ్వరి అతగాడి ముక్కుపట్టుకునూపుతూ.

''ఇది చాలా అన్యాయం రాజీ! పెళ్ళై మూడేళ్ళవుతుంటే అప్పుడే తొందరేంటంటావేంటి? మా రవీంద్రకి కూడా మనతోపాటే పెళ్ళయ్యింది. వాడికప్పుడే ఇద్దరు పిల్లలు తెలుసా?'' బుంగమూతినీసారి ఉక్రోషపు మూతిగా మార్చేసి కాస్త కోపంగా అన్నాడు ఉమాపతి.

కాస్తంటే చాలా కాస్త. చీమతలకాయంత.

ముట్టుకుంటే మాసిపోయేటంత అందంగా వుండే భార్య మీద ఏ మగాడు మాత్రం అంతకన్నా ఎక్కువగా కోపగించుకోగలడు? అది కూడా వలచి వరించి వరంపజేసుకుని చేసుకున్న పెళ్ళామే!

అలాంటి పెళ్ళాం పువ్వుతో సమానం కదా?

''ఒకరితో మనకి పోలికేంటండీ? వాళ్ళకంటే జీవితాన్ని సరిగ్గా ఎంజాయ్ చెయ్యడం రాదు కాబట్టి పెళ్ళికి పరమార్థం పిల్లల్ని కనడమే అన్నట్టు రకీరకీమని కనిపారేశారు. హాయిగా ఓ అయిదారేళ్ళపాటు సరదాగా గడపకుండా ఇప్పట్నుంచే మనకెందుకండీ ఆ ఝంజాటం?''

భార్య అలా అంటుండే ''అయిదారేళ్ళా?'' అన్నాడు ఉమాపతి ఉస్సురని నిట్టూరుస్తూ.

''ఏం బాబూ? అప్పుడే అయ్యగారికి ఈ అమ్మాయి మీద మోజు తీరిపోయిందా? పసిపిల్లల్నాడిస్తూ కూర్చోవాలనిపిస్తోందా?'' అంది రాజేశ్వరి రవంత నిష్ఠూరంగా.

''అది కాదు రాజీ! నాకు చిన్నప్పట్నుంచీ చిన్నపిల్లలంటే చాలా ఇష్టం.'' అన్నాడు ఉమాపతి నసుగుతూ.

''కానీ మీరిపుడు పెద్దయ్యారు గదా? కాబట్టి పెద్దపిల్లలమీదే ఇష్టం పెంచుకోవాలి.'' అయినా నేను మాత్రం చిన్నపిల్లను కానా? కావాలంటే చూడండి'' అంటూ చటుక్కున మంచం మీంచి కిందకు దిగి ఒంటిమీదున్న ఒకే ఒక్క వస్త్రాన్ని జారవిడిచింది రాజేశ్వరి.

అబ్బ! ఎంత అందమైన చిన్నపిల్ల?! చిన్నపిల్లలే కదా అలా బట్టల్లేకుండా... రోజూ చూస్తున్న అందమే అయినా- ట్యూబులైట్ వెలుతుర్లో పాలరాతి నగ్నశిల్పంలా నిగనిగా మెరిసిపోతున్న భార్య అందాన్ని చూసి నిభాయించుకో లేకపోయాడు ఉమాపతి.

స్ప్రింగేక్షన్‌తో తను కూడా మంచం మీంచి కిందకు జంప్ చేసి ఆ 'చిన్నపిల్ల'ని అలాగే నిలువెల్లా వాటేసుకుని నేల మీదకు ఒరిగిపోయాడు.

''అక్కడ మంచముంది మహాశయా! దానిమీద మెత్తటి పరుపు కూడా ఉంది. ఇదేంటిది?'' అతగాడి చేతులిరెండూ చేస్తున్న చిలిపి చేష్టలకి ఒకపక్క పరవశించిపోతూనే- గొణిగినట్టుగా అంది రాజేశ్వరి.

''మరీ ఇంత చిన్నపిల్లలకి మాటలొస్తాయా? ఎక్కడైనా?'' అంటూనే ఆమెను మరి మాట్లాడనివ్వలేదు ఉమాపతి.

జుంటి తేనెను జుర్రుకుంటుంటే మాటలెలా వస్తాయసలు? కటిక నేలే పట్టుపరుపైంది ఓ పది నిముషాలపాటు వాళ్ళిద్దరికీ. అతనిలోని ఉద్రేకం పతాకస్థాయికి చేరుకోవడం గమనించి, ఒకపక్క తన పరిస్థితీ అలాగే వున్నప్పటికీ 'ఒక్క నిముషం' అంటూ అతన్ని తన మీంచి పక్కకు నెట్టేసి లేచి నిలబడింది రాజేశ్వరి.

''ఎందుకనా?'' తెలిసే అడిగాడు ఉమాపతి.

''ఇందుకూ'' అంటూ పరుపు కింద నుంచి దేన్నో తీసి అతని కందించింది 'చిన్నపిల్ల'.

అది... కోహినూర్!

''చిన్నపిల్లల కిలాంటివన్నీ తెలుస్తాయా ఏంటసలు?'' అన్నాడు ఉమాపతి 'ఇది వద్దు' అన్నట్టు అడ్డంగా తలాడిస్తూ.

''నామాట విన్నారా సరే! లేదంటే ఇపుడీ చిన్నపిల్ల మీ చేతికి చిక్కదు.'' అంది రాజేశ్వరి.


అంత బెదిరింపు బెదిరించాక ఆ స్థితిలో అతగాడింక చెయ్యగలిగిందేముంది?

• • •

భర్తకి చిన్నపిల్లలంటే ఎంతిష్టమో తెలిసి కూడా- పెళ్ళై మూడేళ్ళు దాటినా కూడా- ఆమె అతగాడి కోర్కెను మన్నించకపోవడానికి కారణం...

ఆమె అన్నట్టుగా మరికొంత కాలం 'ఎంజాయ్' చేద్దామనికాదు. పిల్లలు పుడితే తన అందం ఎక్కడ పాడైపోతుందోనన్న భయం! చిన్నప్పట్నుంచీ ఆమెకు తన అందం మీద విపరీతమైన మక్కువ. ఇప్పటిదాకా ఆమె జీవితంలో మూడింట ఒకవంతు ఆ అందానికి మెరుగులు దిద్దుకోవడంలోనే, అద్దం ముందు నిలబడ్డంలోనే గడిచిపోయిందీ అంటే అది అతిశయోక్తి కానే కాదు. కానైతే భర్త వద్ద ఆ విషయం బయటపెట్టడం ఇష్టంలేక ఆమె అతన్నలా మభ్యపెడుతూ వస్తోందంతే.

ఒకరోజామె పక్కింటి కరుణతో ఆ విషయం చూఛాయగా ప్రస్తావిస్తుంటే పొరపాట్న ఆ మాటలు ఉమాపతి చెవినపడ్డాయి. దాంతో 'అదన్నమాట అసలు సంగతి'



అనుకున్నాడతను.

• • •

ఆరోజు రాత్రి... ''రాజీ రాజీ మనిద్దరం 'ఓ ఆట' ఆడదామా?'' అన్నాడు ఉమాపతి భార్యతో.

''ఆ మూడ్రోజులూ తప్పితే 'ఆ ఆట' మీరేరోజు మానేరు గనక?'' బిడియంగా నవ్వింది రాజేశ్వరి.

''ఆ ఆట కాదోయ్.''


''మరి?''

చెప్పాడు ఉమాపతి ఓ కొత్తరకం ఆట గురించి.

''ఛీ!'' అంది రాజేశ్వరి.

''ఛీ కాదోయ్! 'అబ్బ' అనిపిస్తుంది ఆడితే. మ్యారీడ్ లైఫ్ ఎప్పటికప్పుడు కొత్తగా అనిపిస్తుండాలంటే అప్పుడప్పుడూ ఇలాంటి కొత్త కొత్త ఆటలాడుతూ వుండాలి.'' అన్నాడు ఉమాపతి కన్నుగీటుతూ.

''ఇలాంటి వింత వింత ఆలోచనలు ఎలా వస్తాయ్ మీకసలు?'' అంది చిరుకోపంగా.



''నీలాంటి అందాల భార్య వున్నవాడికి ఎలాంటి ఆలోచనలైనా వస్తాయ్! ఇంతకీ దేవిగారొప్పేసుకున్నట్టేనా?'' అన్నాడు ఉమాపతి ఆమె కింది పెదవి మీద కుడిచేతి చూపుడువేలితో సుతారంగా రాస్తూ.

''గెలిస్తే నాకేమిస్తారు?'' అడిగింది రాజేశ్వరి.

''మూడువేలు నగదు, లేదా పట్టుచీర. ఒకవేళ నువ్వోడిపోతే?'' అన్నాడు ఉమాపతి.

''ఏం కావాలో మీరే అడగండి.''

''కోహినూర్‌ని ఇక నుంచి మన బెడ్‌రూంకి కోసెడు దూరంలో వుంచాలి.'' చెప్పాడు ఉమాపతి.

''సరే'' అనేసింది రాజేశ్వరి టక్కున. అతను ప్రపోజ్ చేసిన ఆ 'వింత ఆట'లో తానే గెలిచి తీర్తానన్న దృఢ విశ్వాసంతో.

''సరే రెండు స్టిక్కర్ బొట్లు పట్రా'' అన్నాడు ఉమాపతి ఉత్సాహంగా.

ఆ ఆటలో విజయం తనదేనని అతని నమ్మకం.

ఇంతకీ ఆ 'వింతాట' ఏమిటంటే- భార్యాభర్తలిద్దరూ చెరో స్టిక్కర్ బొట్టు తమ శరీరంలో ఎక్కడో ఓ చోట అంటించుకోవాలి. ఇక్కడ అక్కడ అన్న నియమమేంలేదు. ఆ తర్వాత 'రెడీ' చెప్పుకున్నాక ఒకరి శరీరాన్ని ఒకరు తడుముతూ ఎదుటివారి శరీరం మీదున్న స్టిక్కర్ బొట్టుని వెతికి పట్టుకోవాలి. ఎవరు ముందు స్టిక్కర్ బొట్టుని చేజిక్కించుకుంటారో వాళ్ళు గెలిచినట్టు. ఓ అయిదు నిముషాల తర్వాత గేమ్ స్టార్ట్ అయింది. రాజేశ్వరి మాత్రమే కాదు- ఉమాపతి కూడా 'చిన్న పిల్లాడే' అయిపోయాడు.

ఒకరి మీద ఒకరు పడిపోతూ- ఒకర్నొకరు చుట్టేసుకుంటూ- ఎవరి మట్టుకువారు ఎదుటి వ్యక్తి శరీరంలోని ప్రత్యంగుళాన్నీ గాలిస్తూ... విజయకాంక్షతో వాళ్ళిద్దరూ పోటీ పడుతుంటే- రెండు శరీరాలూ అగ్నిగుండాలే అయ్యాయి ఓ పావుగంటలో.

చివరికి పందెం సంగతీ, కోహినూర్ సంగతి కూడా మర్చిపోయి ఆమె 'ఇంకొకందుకు' తనని పెనవేసుకుపోతుంటే- ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసేసుకున్నాడు ఉమాపతి. అలిసి సొలిసి అతని ఎద మీద వాలిపోయాకకాని జరిగినదేమిటో తెలిసిరాలేదు రాజేశ్వరికి.

''ఇదన్యాయం! మోసం!!'' అంది ఉక్రోషంగా.

''ఈ జ్ఞానం ముందే వుండాల్సింది. అన్యాయం అనుకుంటే అప్పుడే అడ్డు చెప్పాల్సింది.'' అన్నాడు ఉమాపతి నవ్వేస్తూ. అప్పుడే అడ్డుచెప్పడానికి అప్పుడామె ఈలోకంలో వుంటేగా?

''ఇంతకీ మీరు స్టిక్కర్ బొట్టు ఎక్కడంటించుకున్నారు?'' అంది సిగ్గుతో రెప్పలు వాల్చుకుంటూ.

''అసలంటించుకుంటేగా?'' అంటూ ఫకాల్న నవ్వి ''నువ్వు?'' అన్నాడు ఉమాపతి.

''నేనేనా అంత తెలివితక్కువదాన్ని? నేనూ అంటించుకోలేదు.'' అంది రాజేశ్వరి తనూ నవ్వేస్తూ.

''దొందూ దొందే అన్నమాట.'' అంటూ మరోమారు ఫకాల్న నవ్వి మరోమారు ఆమెనల్లుకుపోయాడు ఉమాపతి. కోహినూర్ సంగతి గుర్తొచ్చినా ఈసారి నోరు మెదపలేదు రాజేశ్వరి.

• • •

పది నెలల తర్వాత ఆ 'దొంగాట' ఓ బుల్లి పాపాయిగా అవతరించింది వాళ్ళ ఇంట.

ఆ పాపాయిని ముద్దాడుతూ-

''అబ్బ! బుల్లి రాజేశ్వరి ఎంత ముద్దుగా వుందో?'' అని ఉమాపతి అంటుంటే-

''మీ అంత మోసగాళ్ళు ఈ ప్రపంచంలోనే వుండరసలు'' అంటూ మొగుడి నెత్తిన ముద్దుగా ఓ మొట్టికాయ వేసింది రాజేశ్వరి.

అమ్మతనంలోని కమ్మదనం ఇపుడామెకి తెలిసిపోయింది కాబట్టి- ఉమాపతి ''అబ్బా!'' అంటుంటే- ఆమె అతనికేసి మురిపెంగా చూస్తూ కిలకిలా నవ్వింది. ★